పుస్తక ప్రియులకు మహదవకాశం

	కథా సంపుటాలు - సంకలనాలు	రచయిత		అసలు ధర	తగ్గింపు ధర
1.	రసికరాజ తగువారము కామా?	వసుంధర	...	రు. 72-00	రు. 60-00
2.	కథామహల్ - (1999)	37 మంది రచయితలు	...	రు. 116-00	రు. 95-00
3.	నేనూ-చీకటి (నవల)	కాశీభట్ల వేణుగోపాల్	...	రు. 40-00	రు. 30-00
4.	కాశీభట్ల వేణుగోపాల్ కథలు	కాశీభట్ల వేణుగోపాల్	...	రు. 50-00	రు. 40-00
5.	కథామహల్ - 2001	20 మంది రచయితలు	...	రు. 80-00	రు. 70-00
6.	బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు	కవన శర్మ	...	రు. 75-00	రు. 60-00
7.	కథామహల్ - 2002	38 మంది రచయితలు	...	రు. 116-00	రు. 95-00
8.	'రచన' కార్టూన్లు	79 మంది కార్టూనిస్టులు	...	రు. 40-00	రు. 30-00
9.	డా॥ చిత్తర్వు మధు కథలు	డా॥ చిత్తర్వు మధు	...	రు. 50-00	రు. 40-00
10.	దిగంతం *(నవల)*	కాశీభట్ల వేణుగోపాల్	...	రు. 40-00	రు. 30-00
11.	మంచుపూవు *(నవల)*	కాశీభట్ల వేణుగోపాల్	...	రు. 40-00	రు. 30-00
12.	చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)*	వసుంధర	...	రు. 150-00	రు. 130-00
13.	గణిత విశారద *(చిన్నపిల్లల నవల)*	అవసరాల రామకృష్ణారావు	...	రు. 40-00	రు. 30-00
14.	హంసగీతం *(చారిత్రాత్మక నవల)*	వివినమూర్తి	...	రు. 100-00	రు. 80-00
15.	ఈతరం స్త్రీ *(నవల)*	అర్నాద్	...	రు. 80-00	రు. 70-00
16.	కథావాహిని - 2003	32 మంది రచయితలు	...	రు. 100-00	రు. 80-00
17.	తపన *(నవల) (రెండవ ముద్రణ)*	కాశీభట్ల వేణుగోపాల్	...	రు. 60-00	రు. 50-00
18.	బంగారు రోజులు *(నవల)*	కవనశర్మ	...	రు. 40-00	రు. 30-00
19.	నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)*	రవీంద్రనాథ్ ఠాగూర్	...	రు. 30-00	రు. 25-00
20.	ఇరాక్ డైరీ	కవనశర్మ	...	రు. 40-00	రు. 30-00
21.	శ్రీరాముని దయచేతను.. *(నవల)*	వసుంధర	...	రు. 100-00	రు. 80-00
22.	కథావాహిని - 2004	34 మంది రచయితలు	...	రు. 100-00	రు. 80-00
23.	పసిడి మనసులు	జి. జానకీశాస్త్రి	...	రు. 50-00	రు. 40-00
24.	వెన్నెల కురిసిన రాత్రి	అక్కినపల్లి సుబ్బారావు	...	రు. 80-00	రు. 70-00
25.	కథ కంచికి....	ఎం.ఎస్. ప్రకాశరావు	...	రు. 50-00	రు. 40-00
26.	కలకాలం నిలిచేది	తటవర్తి రామచంద్రరావు	...	రు. 150-00	రు. 130-00
27.	కథావాహిని - 2005	30 మంది రచయితలు	...	రు. 100-00	రు. 80-00
28.	అర్ధానుస్వారం	ఎన్. తారక రామారావు	...	రు. 150-00	రు. 130-00
29.	'రచన' అనువాద కథలు	30 మంది రచయితలు	...	రు. 150-00	రు. 130-00
30.	'రచన' అనువాద నవలలు	ముగ్గురు రచయితలు	...	రు. 150-00	రు. 130-00
31.	సాలెగూడు www.utopia.com *(నవల)*	డా॥ చిత్తర్వు మధు	...	రు. 50-00	రు. 40-00
32.	రమణీయం	అనామకుడు	...	రు. 50-00	రు. 40-00
33.	కథావాహిని - 2006	27 మంది రచయితలు	...	రు. 100-00	రు. 80-00
34.	కథాప్రహేళిక కథలు	వివిన మూర్తి	...	రు. 100-00	రు. 80-00
35.	బంధం	ఆర్నాద్ కథలు	...	రు. 150-00	రు. 130-00
36.	ఔనా...!	డా॥ చిత్తర్వు మధు	...	రు. 80-00	రు. 70-00
37.	చంద్ర కార్టూన్లు	చంద్ర	...	రు. 120-00	రు. 100-00
38.	విలువల వెల ఎంత?	ఎలక్ట్రాన్	...	రు. 150-00	రు. 130-00
39.	ఐసిసియు (నవల)	డా॥ చిత్తర్వు మధు	...	రు. 100-00	రు. 80-00
40.	శీలమా అది ఏమి?	అనామకుడు	...	రు. 100-00	రు. 80-00
41.	ఘోష	కాశీభట్ల వేణుగోపాల్	...	రు. 50-00	రు. 40-00
42.	శంఖారావం	తురగా జయశ్యామల	...	రు. 80-00	రు. 70-00
43.	వీరవిక్రమార్కము (అను)బొమ్మలు చెప్పిన కథలు	పాలెపు బుచ్చిరాజు	...	రు. 80-00	రు. 70-00
44.	తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ	ఎన్. తారక రామారావు	...	రు. 150-00	రు. 130-00
45.	నాకూ విశ్రాంతి కావాలి!	వి. రామలక్ష్మి	...	రు. 100-00	రు. 80-00
46.	మీరు దొంగ కాదా మాస్టారూ!	కనుమూరి (కోడూరి) పద్మిని	...	రు. 50-00	రు. 40-00
47.	ముళ్ళ కుర్చీలు	ఎలక్ట్రాన్	...	రు. 50-00	రు. 40-00
48.	బై...బై... పోలోనియా! (నవల)	డా॥ చిత్తర్వు మధు	...	రు. 130-00	రు. 110-00
49.	కథావాహిని - 2007	26 మంది రచయితలు	...	రు. 130-00	రు. 110-00
50.	సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)*	కవన శర్మ	...	రు. 50-00	రు. 40-00

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి : 8
సంచిక : 3
జూన్ : 2008

రచన
ఇంటింటి పత్రిక

187

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : ఎన్నిక(ల)ల ఆనందహేల

చిరునామా:1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net

సంపాదకీయం..... 5

కథలు

చిన్ని	- రాగతి రమ	17
అనుబంధాలు	- గొర్రెపాటి శ్రీను	23
పావురం	- గన్నవరపు నరసింహమూర్తి	26
కథాప్రహేళిక కథ :: పుణ్యఫలం	- బి. రాంబాబు	31
పుత్రోత్సాహం	- అనిసెట్టి శ్రీధర్	46
పున్నమి చందురుడు - యం.ఆర్.వి. సత్యనారాయణమూర్తి		61
మనసు	- న్యాయపతి కమలారాంజీ	67
కథాపీఠం కథ :: హందమే హానందం - సాయిరాం ఆకుండి		70
పార్థా	- డా॥ కంచి విజయలక్ష్మి, కృష్ణకుమార్	75
పుపాలు	- పెద్దాడ వెంకటేశ్వర్లు	78
మన్నిస్తావు కదూ!	- మోదుకూరి జతీంద్రశర్మ	90
అనువాద కథ :: అకారణంగా - గుజరాతీ : బకుల్‌దవే తెలుగు : పాలెపు బుచ్చిరాజు		93

ప్రత్యేక రచన

బౌండరీ రచయిత	- కణుగుల వేంకటరావు	89

శీర్షికలు

ఉత్తర రచన		6
పజిలింగ్ పజిల్ సూచనలు		7
పజిలింగ్ పజిల్ నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర		8
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం		11
సాహితీ వైద్యం	- వసుంధర	54

సీరియల్ రచనలు

గ్లేషియర్	- డా॥ మంథా భానుమతి	12
రాణీగారి కథలు	- సలీం	82
మెలికల మరులు	- ఎలక్ట్రాన్	40
అమెరికామెడీ కబుర్లు	- వంగూరి చిట్టెన్ రాజు	96

వచ్చే సంచికలో కథకులు.....

చావా శివకోటి; అల్లాడ స్నేహలత; తాడిగిరి పోతరాజు;

డి.ఆర్. ఇంద్ర; యెన్నం ఉపేందర్; అరుణ నిష్ఠల; కె.ఎన్.మల్లీశ్వరి;

ఎమ్.హరా; భాగవతుల రామారావు తదితరులు

సలహాదార్లు
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా

మార్కెటింగ్
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041
సంపాదకుడు
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
అసోసియేట్ ఎడిటర్
'హంసలేఖ'

The Only Magazine Administered by Writers

అనువాద ప్రక్రియను అక్కున చేర్చుకున్న భారతీయ భాషలలో తెలుగుది అగ్రస్థానం. ప్రాచీన భాషలైన పాళి, సంస్కృతాల నుంచి ఎన్నో రచనలు తెలుగు సాహిత్యాన్నీ, సారస్వతాన్నీ సుసంపన్నం చేశాయి. బెంగాలీ నుంచి వచ్చిన అనువాదాలు కోకొల్లలు. అవి అచ్చ తెలుగింటి రచనలుగా భాసిల్లాయి. ఆంగ్లం, రష్యన్ భాషల నుంచీ అనేకం తెలుగింటి వాకిట నిలిచేయి. దక్షిణాది భాషలు తమిళం, మళయాళం, కన్నడం నుంచి వచ్చిన రచనలు తెలుగింటి ముంగిట ముగ్గులైనాయి. హిందీ ప్రేమ్‌చంద్ తెలుగువారి గోపీచంద్ లాగానే అలరించేదు.

అలనాడు కన్నడ రచనలనేకం – ముఖ్యంగా త్రివేణిగారివి – తెలుగు చేసి ఒప్పించిన వారు శర్వాణిగారు. అరవయ్యవ దశకంలో త్రివేణి – శర్వాణి జంట పేర్లు తెలుగువారి మనసులను దోచుకున్నాయనడంలో అతిశయోక్తి లేదు. గత దశాబ్ద కాలంలో కన్నడ వాఙ్మయాన్ని తెలుగువారికి అందించినది డా॥ భార్గవి పి. రావుగారు. ఆవిడ ముఖ్యంగా గిరీష్ కర్నాడ్ రాసిన రచనలను అనువదించి ప్రసిద్ధులయ్యారు. 'యయాతి', 'నాగమండలం', 'తలదండ', 'హయవదన', 'తుగ్లక్' మొదలైన నాటకాలు రంగస్థల ప్రదర్శనలివ్వబడి ప్రశంసలందుకున్నాయి. 'తలదండ' అనువాదానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందారు.

హాస్య రచనల మీదున్న అభిమానం కొద్దీ ఆవిడ 'ఆహా...ఓహో...' పేరిట ఒక బృహత్ కథాసంకలనాన్ని మూడేళ్ళ క్రితం వెలువరించారు. తెలుగులో కొన్ని తరాల రచయితల హాస్య కథలు ఆ సంకలనంలో చూడవచ్చును. ఆ సంకలనం తయారీ సందర్భంలో మూడు నాలుగు సార్లు ఆవిడ 'రచన' కార్యాలయానికి వచ్చేరు – నన్ను బాగా తెలిసిన మరో మిత్రుని వెంట బెట్టుకుని. 'ఇలా తోడెందుకండీ' అంటే 'మీతో మాట్లాడడమంటే కొంచెం బెరుకు' అన్న మృదుస్వభావి. ఆ తర్వాత్తర్వాత ఆవిడకు తెలిసొచ్చిందట – ఆ బెరుకు అసందర్భమైనదనీ, అందుక్కారణం వాళ్ళూ వీళ్ళూ చెప్పిన మాటలు వినడం వల్ల వచ్చిందనీనూ. ఆవిడ్ని ఒకటి రెండుసార్లు కలిసిన ఎవరికైనా ఆవిడలోని నిర్మలమైన స్నేహస్వభావం అవగతమవుతుంది. అంత తేలికగా మరచిపోలేని స్నేహశీలి.

ఆ మధ్య నిర్వహించిన 'శర్వాణి అనువాద కథల పోటీ'లో బహుమతి గెలుచుకున్నారు. మొన్న ఏప్రిల్ సంచికలో ఆవిడ తెలుగులో రాసిన 'ప్రత్యర్థి' కథ ప్రచురింపబడి లబ్ధప్రతిష్ఠులైన రచయితల నుండే కాక పాఠకుల నుండి కూడా ప్రశంసలు పొందింది. ఆవిడ అనారోగ్యంలో ఉన్నట్లు చాలా తక్కువ మందికి తెలుసేమో తెలియదు. అకస్మాత్తుగా పేపర్లో అరవై మూడేళ్ళ వయసులో 23 మే 2008న ఆవిడ పరమపదించారన్న వార్త షాకింగ్ న్యూసే అయింది. ఆవిడ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపం తెలియజేసుకుంటూ ఈ సంచికను ఆవిడ దివ్యస్మృతికి అంకితం చేస్తున్నాం!!

శాయి 187

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

ఉత్తర రచన

I liked the article on Sri Nandalal Bose. I was at Shantiniketan during Holi (this year). I could not get any of the Nandalal's works in the local shops there. The official book stores of Shantiniketan was closed that day because of Holi. We do not get see any of Nandalal's works on internet. It is very nice to see the art work published - that too - in colour. Thank you for printing them in color (I know it would have costed a lot). It shows the dedication of Rachana.

Also, I am reading Rani Gari Kathalu regularly. Reading them leaves everyone with positive feelings. Thanks to you and the author.

B.Vijayavardhan (Bangalore)

(As our printers acquired a new colour machine they wanted to have a trail run and hence requested for few colour pages. This unexpected opportunity was used for the best. That was the background and as you rightly said Rachana can't afford colour pages, as such. - Ed.)

I was away from home (Hong Kong) for the last 3 weeks and returned from UK only today. The first thing I did to chill out was to read Rachana and then to attempt the new Puzzling puzzle. As it may be late to send it by post, I am sending it through email. It is fine with me even if you do not accept it as it is not on hard copy. I am just sending it out of my enthusiasm.

This new pattern of puzzling puzzle is more engro- ssing. Though I'm repeating myself, setting puzzles is a time-consuming intellectual task. Many thanks and congratulations to Sri Surendra garu.

Narasipuram Muralimohan (Hong Kong)

(In the circumustances explained, your entry will be considered along with the other enties. - Ed.)

శ్రీ కవనశర్మగారి 'నాలుగు దినాలు' కథ కనువిప్పు కలిగించేదిగా వుంది. స్వాతంత్ర్యం, స్వరాష్ట్రం వచ్చినా బీదప్రజలు అగచాట్లు పడుతూనే వున్నారు. రిజర్వేషన్లు కొన్ని కుటుంబాలకే పరిమితమయ్యాయి. ఈ కథ అన్ని భాషల్లోకి అనువదించి వారి ప్రముఖ పత్రికలలో వేయతగ్గది. అభినందనలు.

– అద్దంకి వేంకటేశ్వరరావు (ముంబయి)

ఏప్రిల్ 'రచన'1.5.2008న మే నెల 'రచన' 8.5.2008న అందుకున్నాను. సంతోషం. ఆలస్యమైనా అందితే అదేచాలు. పోస్టు శాఖవారి ముద్రలు – ఎక్కడా పడకుండా వచ్చాయి. తేదీలను చూసి తప్పు పట్టే అవకాశం మనకి ఇవ్వకుండా బట్వాడా చేస్తున్నారు.

ఏప్రిల్ 'రచన'లో కథలు బాగున్నాయి. ముఖ్యంగా కథాపీఠానికి ఎంపికైన 'ప్రత్యర్థి' కథ ఒక జీవిత సత్యాన్ని కేవలం ఉపదేశపు ధోరణి లో కాక ఒక స్త్రీ మనోవవీధిని విశ్లేషించినట్టు సాగింది. కాలచక్రం తిరుగుతూనే ఉంటుంది. వయోధర్మం దాని పని అది చేసుకుపోతూనే వుంటుంది. అది కురిపించే మార్పులు హుందాగా స్వీకరించడంలోనే ఆనందం ఉంది అన్న సందేశం రచయిత్రి ప్రతిపాదించారు. గతంలో బుచ్చిబాబు ఈ సత్యాన్ని ఒక కథలో స్పృశించినా 'ప్రత్యర్థి' కథ దాని ప్రత్యేకతను నిలుపుకుంటూ కొనసాగింది.

'సారీ రా సారికా', 'సమస్య' కథలు కూడా ఉత్తమ స్థాయి కథలే.

– గిడుగు రాజేశ్వరరావు (పూణె)

నా రచనల మీద బొత్తిగా శీతకన్నేశారు.

'విద్య నిగూఢంబగు విత్తము' అన్న కథను ప్రచురణకు తీసుకున్నట్లుగా 'రచన'లో ప్రచురించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ప్రచురించనేలేదు. మరి ఎప్పటికి నా రచన మీద మీకు దయ కలుగు తుందో ఎప్పటికి 'రచన'లో ప్రచురింపబడే అదృష్టానికి నోచుకుంటుందో...?

అలాగే భారతంలోని కర్ణుని గురించి 'క్షత్రియుడు' అన్న కథను కూడా 'రచన'లో ప్రచురించేందుకని మీ పరిశీలనకు పంపిం చాను. అది కూడా త్వరలో 'రచన'లో ప్రచురి స్తారని ఆశిస్తున్నాను.

(మంచి రచనల మీద మేము దృష్టి పెడతామే తప్ప 'శీతకన్ను' వేయం. మీ కథ 'విద్య నిగూఢంబగు విత్తము' ఆగస్టు సంచికలో ప్రచురించబడవచ్చు. మరో కథ ప్రచురణకు స్వీకరింపబడలేదు. స్టాంపులు అంటించిన స్వంత చిరునామా కల కవరు జత చేయని కారణంగా అది త్రిప్పిపంపబడలేదు. మీ చిరునామా మార్పు గమనించడమైంది. మీ చందా కాలపరిమితి పూర్తయి సరిగ్గా రెండు సంవత్సరాలయింది. పొడిగించగలరను కుంటున్నాము. – సం॥)

దీ మెర్సీ కిల్లింగ్ : ఆఖరి పేరా చదువు తూంటే హృదయం గట్టిగా పిండుతున్నట్లుగా కళ్ళలోంచి కన్నీటి ధారలు ధారాపాతంగా కారిపోయినయి.

కన్నకూతుర్ని సాంప్రదాయాల పేరిట కఠి నంగా శిక్షించాలన్న శాడిస్టు మనస్థత్వమే కానీ నిజంగా అసలు కన్నపిల్ల మీద ప్రేమ వాత్సల్యా లనేవే లేని తండ్రి మంగళ తండ్రి. 1979ల నాటికీ రచయిత్రి మెర్సీ కిల్లింగ్ పేరుతో వైధవ్యం ప్రాప్తించిన ఆడపిల్లల స్థితిగతులను అంత దయనీయంగా రాసిందంటే నిజంగా అది శోచనీయ విషయమే.

కూతురులోని భావాలు అర్థం చేసుకుని ఆమె ఆ స్థితికి కుమిలిపోతారే కానీ, దాని ఖర్మ అలా కాలింది. మనం సుఖపడాలనుకుని పెళ్ళాంతో గది తలుపు వేసుకునే మంగళ తండ్రి మహాస్వార్థపరుడు మాత్రమే కాదు మహాక్రూరి.

ఆచార సంప్రదాయాలకు మీరి కూతురుకు పునర్వివాహం చెయ్యకపోయినా కూతురుకు స్వాంతన చెప్పుతూ ఓదార్చాలి. వయసులో వున్న కూతురి కోరికలు అణుచుకుంటున్నదని తండ్రే ఆ కూతురు తల వెంట్రుకలు గొరిగించా లనుకుంటాడు. తలలు బోడులైన తలపులు బోడులవునా? అసలు మెర్సీ కిల్లింగ్ అన్న హెడ్డింగ్ చదవగానే గాంధీ మహాత్ముడు బాధతో విలవిల్లాడుతున్న మేకపిల్లను, దాన్నా బాధల నుంచి విముక్తి కలిగించేందుకు గాను దాన్ని చంపమంటాడు. అలాగే ఈ కథలోనూ. నయం కాని, నయం అవ్వలేని రోగంతో బాధపడుతూ చావు కోసం దయనీయంగా ఎదురు చూస్తూ రోగ తీవ్రతతో బాధపడే మనిషిని జాలితో కరుణించాలి. అదే మెర్సీ కిల్లింగ్ పేరుతో చంపబడే ఓ మనిషి కథ అనుకున్నానే కానీ, ముక్కుపచ్చలారని ఆరోగ్యం, అందం, యవ్వనం తో తొణికిసలాడే యువతికి భర్త పోయి క్రూరసాంప్రదాయాల పేరున తండ్రే కన్న కూతుర్ని పెట్టేబాధలు చూడలేక తల్లే కూతురుకు పాలలో విషం ఇచ్చి కూతుర్ని హత్య చెయ్యడం అనేది అతి ఘోరాతి ఘోరం.

ఆ ఇచ్చే విషం ఏదో ఆ మొగుడికిచ్చి పీడా విరగడ చేసుకుండాల్సింది.

అమ్మ, కూతుళ్ళ పీడ విరగడైయేది....!

– ఎ. సువర్ణ (బెంగళూరు)

❖

పజిలింగ్ పజిల్

సూచనలు

ఇవి అంత సాదాసీదా పజిళ్ళు కావు గనుక క్రాస్‌వర్డ్ పజిళ్ళ పూరణ విషయంలో ప్రాథమిక దశలో ఉన్న పాఠకులకు ఉపయుక్తంగా ఉంటాయని భావించి ఇవ్వబడుతున్న సూచనలివి.

క్రాస్‌వర్డ్‌లలో ఇవ్వబడే ఆధారాలు సాధారణంగా రెండు రకాలు - Plain clues లేక easy clues (సాధారణ ఆధారాలు) అనేవి మొదటి రకమైతే Cryptic clues (నిగూఢ ఆధారాలు) అనేవి రెండవ రకం. సాధారణ ఆధారాలు సూటిగా, సాదా సీదాగా ఉండడం వల్ల సమాధానాలు రాబట్టడం అంత కష్టం కాకపోవచ్చు. చాలావరకు ఇవి పొట్టిగా ఉండి సమానార్థక పదాలను, లేక సంబంధిత పదాలను సమాధానాలుగా కలిగి వుంటాయి. అందుచేత వీటిలో వినోదం పాలు తక్కువ. ఇక నిగూఢ ఆధారాలు తికమక పెట్టేవి కనుక వీటికి సమాధానాలు కనుక్కోవడం అంత సులభం కాకపోవచ్చు. కానీ వీటిలో వినోదం ఎక్కువ. Anagramsను అర్థం చేసుకుని సాధించడం పజిల్ పూరణలో ఒక ముఖ్యమైన విషయం. ఏ పదంలోని అక్షరాలనైతే తారుమారు చేయగా మరొక కొత్త పదం ఏర్పడుతుందో ఆ మొదటి పదాన్ని anagram అంటారు. (ఉదాహరణకు - **నవల** - వలన) ఈ పజిళ్ళలో ఇవి పుష్కలంగా ఉండడాన్ని పాఠకులు గమనించవచ్చు. Anagramకు సరైన పదం నాకు తెలిసింతవరకు తెలుగులో లేదు. Anagrams మాత్రమే కాక ఆధారాలలోని పదాలకు, అక్షరాలకు, వాటి క్రమానికి రకరకాల మార్పులు చేసి అక్షర కేళి (word play) జరిపే అవకాశం ఉంటుంది ఈ నిగూఢ ఆధారాలలో.

ప్రాథమిక దశలో ఉన్నవాళ్ళకు నిగూఢ ఆధారాలు గందరగోళంగా ఉండి చిరాకు తెప్పిస్తే పజిళ్ళతో బాగా పరిచయమూ, వాటిని పూరించడంలో అనుభవమూ ఉన్నవాళ్ళకు సాధారణ ఆధారాలు చప్పగా, పసలేని విధంగా (uninteresting గా) తోచడం సహజం. రెండు రకాల వాళ్లకూ మనోరంజకంగా ఉండేలా ఒక మధ్యేమార్గాన్ని అవలంబిస్తున్నాను నేను. అదేమిటంటే నిగూఢ ఆధారంలోనే ఒక భాగమైన సాధారణ ఆధారాన్ని వీలును బట్టి Italic typeలో ముద్రించే ఏర్పాటు చెయ్యడం. సాధారణ పాఠకులు కనుక్కోవలసిందల్లా ఈ Italic typeలలో ఉన్న వాటికి సమానార్థక లేక సంబంధిత పదాలు. ఇక నిగూఢత (crypticity) ఇష్టం ఉన్నవాళ్లు మొత్తం ఆధారాన్ని చదువుకోవాలి.

విజ్ఞానం కాక వినోదమే ప్రధానంగా భావించి తయారుచేయబడ్డ పజిళ్ళు ఇవి. సాధ్యమైనంత వరకు నిఘంటువు అవసరం లేకుండానే పూరించగలిగేలా ఉండాలన్నది కూడా నా అభిమతం. మరొక్క విషయం. నిగూఢ ఆధారాల విషయంలో ఎక్కువ వరకు అర్థం ప్రకారం పోకుండా ఆధారాలలోని పదాలను, అక్షరాలను జాగ్రత్తగా పరిశీలిస్తేనే సమాధానం దొరకుతుందని మరిచిపోవద్దు.

ఇక సాగండి - పజిల్‌ను పూరించే దిశగా. ఆల్ ది బెస్ట్!

- డాక్టర్ ఎన్. సురేంద్ర

నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో, తనకు నచ్చిన, రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. మే '08 'రచన'లో ప్రచురింపబడిన - ***కత్తెర :: బి.పి.కరుణాకర్; పరమార్థం :: సునీల్ గూరి*** *కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది. *- సంపాదకుడు*

రాచకొండ రచనా పురస్కారం

రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి రచనా మార్గాన్ని అనుసరించి కథా రచనలు చేసిన, చేస్తూ ఉన్న రచయితలకి ప్రతియేటా పురస్కారంగా 5000 రూ॥; దారి, వసతి ఖర్చులకుగాను 1000 రూ॥ - వెరసి అక్షరాల 6000 రూ॥ ఇవ్వటానికిగాను "*రాచకొండ రచనా పురస్కార సమితి*" ఏర్పడింది. దీనికి అధ్యక్షులు కాళీపట్నం రామారావుగారు, కార్యదర్శి 'రచన' శాయిగారు, కోశాధికారి కవనశర్మగారు. ప్రతీ సంవత్సరం సాహితీ అభిమానులు సూచించిన పేర్లను పరిశీలించి పై ముగ్గురు పురస్కారం ఎవరికివ్వాలన్నది నిర్ణయిస్తూ వస్తున్నారు. ఇప్పటికి 1998లో భూషణం గారికి; 1999లో (శ్రీమతి) బీనాదేవిగారికి; 2000లో పతంజలిగారికి; 2001లో కేతు విశ్వనాథరెడ్డిగారికి; 2002లో డా॥ కేశవరెడ్డిగారికి; 2003లో వివినమూర్తిగారికి, 2004లో సొదుం జయరాంగారికి; 2005లో సింగమనేని నారాయణగారికి; 2006లో "అర్నాద్"గారికి; 2007లో తుమ్మేటి రఘోత్తమ రెడ్డిగారికి 'రాచకొండ రచనాసాగరం' ఆవిష్కరణ సందర్భంగా జూలై 30, 2007న అంట్యాడ అప్పలనాయుడుగారికి ఈ పురస్కారాలు ఇచ్చాం. 2008కి గానూ ***'తాడిగిరి పోతరాజు'***గారు ఈ పురస్కారానికి ఎంపిక చేయబడ్డారు. **3 ఆగస్టు, 2008**న **హైదరాబాదు**లో జరిగే సభలో ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.

తెలుగు కథాభిమానులకో విన్నపం

ఈ పురస్కార నిధి విషయంలో మీకు తోచిన సహాయం అందజేయమని అర్థిస్తున్నాం. చెక్కులు, డ్రాఫ్టులు "**రాచకొండ రచనా పురస్కారం**" పేరిట, "***శ్రీకాకుళం***" లో చెల్లింపబడే విధంగా, పంపమని కోర్తున్నాం.

మాలో ఎవరికైనా మీరు నేరుగా మీ విరాళం అందించవచ్చు

కాళీపట్నం రామారావు	వై.వి.ఎస్.ఆర్.ఎస్. తల్పశాయి	కవన శర్మ
విశాఖ బ్యాంక్	1-9-286/3,	H.No. 53, 6th Main,
'ఎ' కాలనీ	విద్యానగర్	తాతానగర్, కొడిగె హళ్ళి,
శ్రీకాకుళం - 532 001	హైదరాబాద్ - 500 044	సహకార్ నగర్ (పోస్ట్)
		బెంగుళూరు - 560 092

అందమె ఆనందం...

కథాపీఠం

అందవే ఆనందవైునప్పుడు జీవితవే ఒక నాటక రంగం - వసుంధర

సాయిరాం ఆకుండి

"అల్పుడెపుడు బల్కు..."

మిక్సరుగ్రైండరు మీట తిప్పినట్టుగా గున్నవ్వ శీనుగాడి మీద ప్రయోగించిన తొడపాశానికి వాడు ఎనిమిది కొకటి తక్కువ రాగం అందుకున్నాడు.

ఏ మాత్రం సెంటిమెంటుకు లోనవ్వ కుండా పద్యంలో ఒక్కో అక్షరమూ ఒత్తి పలుకుతూ వాడివైపు చూసింది గున్నవ్వ. రాగయుక్తంగానే పద్యాన్ని అప్పజెప్పేడు వాడు.

"ఆ చిన్తెలుగు మేష్టుగాడి నడ్డి విర గొట్టాలి. పొడుంకాయ మీదున్న శ్రద్ధ ఈ బుడంకాయల మీద లేదు... తెలుక్కి ప్రాచీన భాష హోదా కోసం పోరాడుతున్నావఁని మా గొప్పగా జెప్పేడు వాడు! వీళ్ళు... ఈ కుర్ర కుంకలు... తెలుగుని మహా ప్రాచీన భాషగా గుర్తించి మూలపడీసేరు!–" గున్నవ్వ చెడామడా దులుపేస్తుంటే శీనుగాడూ, మరో నలుగురు కుర్రాళ్ళు బిక్కుబిక్కుమంటూ పద్య పఠనం కావిస్తున్నారు.

సొజ్జి తయారు చేస్కోడానికి, కుంపటి మీదుంచిన నీళ్ళు మరిగాయోమో చూట్టం కోసం వంటింట్లోకి వెళ్ళింది గున్నవ్వ.

"గున్నవ్వా... గున్నవ్వా... గున్నవ్వా..?" వీధిలోంచి గుక్క తిప్పుకోకుండా అరుస్తు న్నాడు గాడేపల్లి శాస్తుర్లుగారి మనవడు మహేశు.

"అలా అరచి గీ పెట్టక పోతే ఉన్న ఫళంగా వచ్చి విషయమేమిటో ఏడవొ చ్చుగా" –అంతే స్థాయిలో పై కప్పు ఎగర గొట్టింది గున్నవ్వ.

రెండు క్షణాల్లో, ఓ సైకిలు టైరుని గింగ రాలు తిప్పుతూ సరాసరి వంటింట్లో కొచ్చీ సేడు మహేశు.

"రేయ్... అంట్ల వెధవా!... ఏంట్రా అదీ...తీయ్..." గంగవెర్రులెత్తింది గున్నవ్వ.

గున్నవ్వ తిట్ల పురాణాన్ని కొనసాగించ బోతే అడ్డుకుని, ఒగరుస్తూ చెప్పాడు వాడు.

"పబ్లిక్ బూత్ పైడిరాజు చెప్పేడూ, హైద్రాబాదు నుంచి నీకు ఫోనొచ్చిందట... మళ్ళా అయిదు నిమిషాల్లో వస్తుందట".

ఇహ సమాధానం కోసం చూడకుండా టైరుని తిప్పుకుంటూ పోయాడు మహేశు, ఎవరయ్యుంటారబ్బా అనాలోచిస్తూ సొజ్జి గిన్నె కుంపటి పై నుంచి దించేసి వడివడిగా బైటకి నడిచింది గున్నవ్వ.

❖ ❖ ❖

"హలో– హలో– గున్నత్తా – నేనూ సుబ్బరమణ్యాన్ని, ఐద్రాబాదు నుంచీ"

"ఎవరూ – సుబ్బడూ– హోరి వెధవా– ఇన్నాళ్ళకి గుర్తొచ్చానా... సర్లే బావున్నావా"

"ఆ వేమందరం బావున్నాం– నీ సంగతేంటి... దశాబ్దం గడిచింది, ఓసారి రావచ్చుగదే – అందర్నీ చూడొచ్చు– ఆ మక్కువ ఊరంటే నీకు మహా మక్కువ... కాదన్ను, కానీ ఓ సారి ఇటు వచ్చెళ్ళొ చ్చుగదే!"

"ఒరే– అప్పుడప్పుడూ ఇలా ఫోన్లు చెయ్డం తప్పితే – నువ్ మాత్రం వచ్చే వేంట్రా?!"

"సర్లేవే– నాకు వీలయ్యే పరిస్థితి లేదు– నువ్ మాత్రం రావాల్సిందే"

"చూద్దాం లేరా"

"అదేం కాదు– వచ్చే సోమవారం అమ్మలు పిన్ని మనవడి పెళ్ళి– జహీరా బాద్‌లో–"

"నిజవా– అమ్మలు అప్పుడే మనవడి పెళ్ళి చేస్తున్నాదీ?"

"ఆ – అంచేత నువ్ రేపో ఎల్లుండో బయల్దేరి వచ్చేయ్"

"రావాలనే వుందిగానీ..."

"మరేం ఆలోచించక బయల్దేరు... ఎవర్నేనా పంపనా?"

"అక్కర్లేదురా– బొబ్బిలి వెళ్ళి అక్కణ్ణుంచి విజీనగరం చేరుకుని విశాఖో, ఈస్టుకోస్టో ఎక్కేస్తాను – ఇహ సికింద్రాబాదు స్టేషనుకి కూతవేటు దూరంలో నీ ఇల్లు – ఆ ఇల్లే గదా – నాకు బాగా గుర్తు"

"అవును ఆ ఇల్లే – నాకు తెల్సు గున్నత్తా – నువ్ సింగిలే హేండుతో సాధించుకొచ్చీ గలవని – సరే వుంటా మరి–"

చాన్నాళ్ళ తర్వాత సుబ్బరమణ్యం పలకరింపుకి గున్నవ్వ ఆనందపడింది. వేడి సొజ్జి ముద్దలు చేసుకు తింటూ గతం నెమరేసుకుంది గున్నవ్వ.

గున్నవ్వకి పధ్నాలుగో ఏటే పెళ్ళయి పోయింది. దురదృష్టవశాత్తూ ఆవెు

అత్తింటికి చేరకుండానే భర్త చిదానంద మూర్తి కన్నుమూశాడు. అప్పట్నించి ఆమె వైధవ్యం పాటిస్తూ ఆ తర్వాత పెళ్ళయిన చెల్లెమ్మ రమణమ్మ, మరిది నరిసిమ్మూర్తిల దగ్గర కాలం వెళ్ళబుచ్చీసింది. అయిదేళ్ళ క్రితం రవణమ్మా, నరిసిమ్మూర్తీ తమ కొడుకు దగ్గరకెళ్తూ తనని రమ్మన్నా వెళ్ళ లేదు. మక్కువతో రామయశెట్టి దాతృత్వం కొద్దీ ఇచ్చిన గుడిసెలో ఉంటూ ఇరుగు పొరుగు పిల్లలకు పద్యాలూ, పురాణాలూ చెబుతూ కాలక్షేపం చేస్తోంది.

ఇన్నాళ్లకి– మళ్ళీ సుబ్బరమణ్యం ఫోను ఆమెకి సంతోషాన్నిచ్చింది.

❖ ❖ ❖

"హౌరా నుంచి – హైద్రాబాద్ వెళ్ళు – ఈస్టుకోస్టు ఎక్స్‌ప్రెస్ – ఆరవ నెంబరు – ఫ్లాట్ ఫారంపై – వచ్చి వున్నది–" అరడజను మంది అమ్మాయిలు ఒక్కో ముక్కా మాట్టాడినట్లుగా వినబడిన అనౌన్స్‌మెంటుకి విసుక్కుంటూ జనతా బోగీ దిగింది గున్నవ్వ. ఏ పెద్ద పులో వెనక పరిగెడుతున్న చందాన ఆదరాబాదరాగా పరుగులు తీస్తున్న జనాల్ని చూసి హాచ్చెరపడిపోయింది. స్టేషను బయటికొచ్చి చూస్తే అంతా చీకటి – పవరు కట్టన్నమాట! –

"నయవే – ఇక్కడ రెండు మూడు గంటలపాటు పవరు కట్టు చేస్తారు – మా వూళ్ళో అయితే పవరు పుట్ – రెండూ, మూడు గంటలపాటు పవరిస్తాడు..." స్వగతించుకుంటూ వెస్ట్ మారేడుపల్లి క్వార్టర్స్ దగ్గరకి చేరుకుని ఎడం వైపు పార్కుని ఆనుకుని వున్న సుబ్బరమణ్యం ఇల్లు గుర్తుపట్టి లోపలి కడుగు పెట్టింది. తలుపు తెరిచే వుంది.

"సుబ్బా – రేయ్ సుబ్బడూ..." హాల్లోకి నడిచింది.

"ఎవరూ" అంటూ చేత్తో కొవ్వొత్తి పట్టుకుని ఒక ఆకారం లోపల్నుంచి హాల్లోకి వచ్చింది.

కొవ్వొత్తి వెలుగులో ఆ ఆకారాన్ని చూడగానే గున్నవ్వకి వణుకొచ్చింది. కెవ్వున అరవబోయి తమాయించుకుంది. కాశీమజిలీ కథల్లాంటి అభూత కల్పనల్ని అవలీలగా చెప్పే గున్నవ్వకే గగుర్పాటు కలిగింది.

జుత్తంతా ఆకుపచ్చగా, మొహవంతా గోధుమ రంగు పొడలు, పొడలుగా గచ్చ పిక్కరంగు చారలతో కాళ్ళూ, చేతులూ, భుజాలూ... నైటీలో వున్న ఆ ఆకారం గుడ్లు మిటకరిస్తూ తననే చూస్తుండడంతో గున్నవ్వకి గొంతు తడారింది.

సుబ్బులు గాడిల్లనుకుని కొరివి దెయ్యాల కాలనీలోనికి ఎంటరయిపోయానా అనే సందేహం కలిగింది గున్నవ్వకి.

"వచ్చిందెవరూ?" మరో గొంతు కీచుగా వినపడ్డంతో ఆ వైపు చూసింది. కొవ్వొత్తి వెలుక్కి అలవాటు పడడంతో ఆ గదిలో కుడి మూల తలవెనక్కి వాల్చేసి కుర్చీలో కూర్చున్న మరో ఆకారం కన్పించింది. అరచెయ్యి మందాన గుండ్రటి, తెల్లటి కనుగుడ్లు, పొడలు పొడలుగా శరీరం...ఇంకొంచెం తేరిపార చూడగా– ఆ పక్కనే గోడ కానుకుని కూర్చున్న మరో మూడు ఆకారాలు ఇంచు మించు ఇదే రూపురేఖల్తో కన్పించాయి.

సందేహం లేదు... తను క్షుద్ర శక్తుల స్థావరంలోనికి ప్రవేశించానని రూఢీ చేస్కుని గిర్రున వెనక్కి తిరిగింది గున్నవ్వ.

అక్కడొక భారీకాయం ఎదురుగ్గా నిలబడి తనవైపే చూస్తూ పళ్ళికిలించింది.

కొవ్వొత్తి వెలుక్కి తను అడ్డంగా వుండడంతో ఆ ఆకారం రూపురేఖలు అర్థం కాలేదు.

"శ్రీ ఆంజనేయం, ప్రసన్నాంజనేయం.."

గాఠిగా దండకం చదవడం మొదలెట్టింది గున్నవ్వ.

ఆంజనేయుడు కరుణించాడు, అరడజను నామాలు చదివేసరికి తక్కున కరెంటొచ్చీసింది.

రెండు చేతుల నిండా కూరగాయల సంచీలతో, నవ్వుతూ నిలబడ్డ సుబ్బరమణ్యంని పోల్చుకుని 'హమ్మయ్య' అనుకుంది గున్నవ్వ.

"గున్నత్తా..."

వాడు సుబ్బడే అని రూఢీ అయిపోవడంతో ధైర్యం వచ్చీసింది. గున్నవ్వ మెల్లగా వెనక్కి తిరిగింది. నైటీలలో తారాడుతున్న ఆ అయిదుగురూ ఇంటిలోని అడంగులని అర్థవయింది. అయినప్పటికీ "ఎవర్రా వీళ్ళూ?"... అనడిగింది గున్నవ్వ. ఆసరికే కుర్చీలోంచి లేచొచ్చిన ఆకారం చెయ్యూపి గొణిగింది.

"నేను పిన్నిగారూ... సులోచనని – బావున్నారా?"

కథాపీఠం పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు 'కథాపీఠం పురస్కారం' (రు.1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరపునగానీ, తమవారి తరపునగానీ అందజేయ వచ్చును. అందుకుగాను **రు.1500/-** పంపవలసి ఉంటుంది.

- సం.

స్మృతి

కిడాంబి రఘునాథ్ గారిని గురించి నాల్గు మాటలు

ఎప్పుడూ ఏదో చేయాలనే ఉత్సాహంతో ఉరకలు వేస్తూ అందరూ తనవారే అనుకునే మనిషి రఘునాథ్.

"మనం ఏదైనా చేయాలనే పట్టుదల ఉంటే సాధించగలం" అనే ధీమా గల స్వభావం అతనిది. ఏ సమయంలో ఎవరికి, ఏ సహాయం కావాలన్నా ముందుకుఱికే రఘునాథ్ 59 సంవత్సరాలకే తన భార్య, కూతురు, అల్లుడు, మనవణ్ణి తీరని వేదనకు గురిచేసి ఇహలోకాన్ని వదిలిపెట్టారు (అక్టోబర్ 25, 2003).

రఘునాథ్ జూన్ 4, 1944లో వనపర్తి అనే చిన్న గ్రామంలో కిడాంబి నరసింహాచార్లు, అంబుజమ్మ గారలకు జన్మించి, హైదరాబాద్‌లో 1964లో ఎం.ఎస్‌సి ఫిజిక్స్ చేసి, కాన్పూర్ ఐఐటిలో మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో ఎం.టెక్. పూర్తి చేశారు. అమెరికాలో పిహెచ్.డి. చేసి సోలార్ ఎనర్జీ ఫీల్డ్‌లో పనిచేసి, ఇండియాతో పాటు సుమారు నలభై దేశాలకు సోలార్ ఎనర్జీ ఎక్విప్‌మెంట్ సప్లై చేసి వ్యాపారం చేశారు.

తెలుగు భాషన్నా, సాహిత్యమన్నా విపరీతమైన మమకారం. 1984లో అమెరికాలో 'తెలుగుజ్యోతి' పత్రికకు లైఫ్‌టైమ్ ఎడిటర్‌గా నియమితులై పత్రికను సుమారుగా 20 సంవత్సరాలు ధారావాహికంగా నడిపారు. తెలుగు సంస్కృతి, సాహిత్యాభివృద్ధి కొరకు ఎంతోపాటు పడి, వివిధ రంగాలలో నిష్ణాతులైన కళాకారులని ఇండియా నుండి పిలిపించి వారి కార్యక్రమాల్ని విజయవంతంగా ఏర్పాటుచేశారు.

హైదరాబాద్‌లో వేగేశ్న పద్మావతి హేండీకేప్డ్ సంస్థ యొక్క వ్యవస్థాపనకు ఎన్నో విధాలుగా కృషి చేసి, చేయూతనిచ్చిన దాత రఘునాథ్.

ఇంకా ఎన్నో చేయాలని ప్రణాళికలు వేసుకొని దైవమొక రకంగా తలచగా వెళ్ళిపోయిన ఆయన స్మృత్యర్థం 'రచన'లో జూన్, జులై, ఆగస్టు నెలల్లో ప్రచురింపబడే కథలకు పురస్కారం అందజేయాలనే ఈ చిన్న ఆలోచనను అమలులో పెట్టారు - ఆయన భార్య ప్రభ రఘునాథ్, కూతురు ఉష కిడాంబి, అల్లుడు శ్యాం పెరంగూర్.

గరగరా నవ్వాడు సుబ్బరమణ్యం - "పోల్చుకోలేదంటే గున్నత్తా! - ఇది నా పెళ్ళాం సులోచనా, వాళ్ళిద్దరూ కూతుళ్ళు రమ్య, వాసంతీ, ఇదేమో చెల్లెలు పద్మా, దాని కూతురు లిల్లీ..."

"ఈ అవతారాలేంట్రా".

"బ్యూటీ కేర్... అందమూ, పరిరక్షణా..." కిసుక్కుమన్నాడు సుబ్బరమణ్యం.

నెమ్మదించిన గున్నవ్వ కుర్చీలో చతికిలబడింది - "మరీ ఈ పేడా, బంకా, మన్నూ ఎంట్రా ఒంటినిండా..."

"అదంతా ఫేసు ప్యాకూ, ముల్తానా ముట్టీ... ఇంక అర్థం కాని పేర్లు చాలా వున్నై - అబ్బో.... చాలా ఖరీదైన వ్యవహారం... అందమా, మజాకా!" గునిసాడు సుబ్బరమణ్యం.

ఆడంగులంతా కొరకొరా చూసేరు.

"సర్లే గానీ - మొహాలు కడుక్కురండ్రా - మీ అందచందాలు చూస్తాను" గున్నవ్వ ప్రేమగా పిలవడంతో అందరూ మొహాలు కడుక్కుని ఆమె చుట్టూ చేరారు.

❖ ❖ ❖

"రేపు మధ్యాహ్నం లంచ్ కామత్ హోటల్‌కి ఆర్డరిచ్చేసేను. భోయనాలు కానిచ్చీసి మూడు గంటలకి మనం క్వాలిస్‌లో బయల్దేరతాం. ఆరయ్యేసరికి పెళ్ళివారిల్లు చేరుకుంటాం" హాలు మధ్యలో ఈజీ ఛెయిర్లో కూర్చొని ప్రయాణం వివరాలు అందరికీ చెప్పాడు సుబ్బరమణ్యం.

గున్నవ్వకి ఓ సందేహం మెదిలింది.

"అవునొరే! - వంటలు చెయ్యక్కర్లేదంటున్నావ్? - మరి రెండు సంచుల నిండా కూరగాయలు పట్టుకొచ్చేవేంట్రా?"

"ఓ - అవీ వంటలక్కాదు గున్నత్తా! - బ్యూటీకేర్ కోసం - వీళ్ళకీ ముఖ సౌందర్యానికీ -కేశ సౌందర్యానికీ-"

"వాటిని పిండీ, పచ్చడీ చేసి ఒంటికి పట్టించే బదులు సుబ్బరంగా వండుకు తింటే నిగారింపు వస్తుంది కదా!"

గున్నవ్వ ధర్మసందేహానికి ఠకీమని సమాధానమిచ్చింది వాసంతి.

"అది కాదు గున్నవ్వా... ఈ కూరగాయలు వండుకు తిన్నాక, అవి జీర్ణమయ్యేక, రక్తంలో కలిసి, చర్మం లోపలి పొరల్లోంచి పనిచేసుకుంటూ వచ్చి అప్పుడు చర్మంపైన ఫలితం చూపిస్తాయి. చాలా టయిం పడుతుంది. అదే ఎంచక్కా రుబ్బేసి చర్మం పైనే పూసే మనుకో - ఇట్టే ఫలితం చూపిస్తుంది"

నోరెళ్ళబెట్టి చూస్తుండిపోయింది గున్నవ్వ. ఇదేదో సైంటిస్టులు పరిశోధనలు చేసి కనిపెట్టిన నిజమయ్యుంటుందని తలచి గమ్మున ఊరుకుండిపోయింది.

❖ ❖ ❖

సోమవారం రానే వచ్చింది. ఉదయం పదయ్యేసరికి ఆడాళ్లు ఐదుగురూ బైటికి బయల్దేరారు.

"ఓ పక్క ప్రయాణానికి టయిం దగ్గర పడుతుంటే ఇప్పుడెక్కడికర్రా?"

"బ్యూటీ క్లినిక్‌కెళ్ళొస్తాం గున్నవ్వా" రమ్య సమాధానమిచ్చింది.

"నిన్నంతా తయారవుతూనే వున్నారు కదర్రా"

"అదదే.. ఇదిదే - బైది బై నువ్ కూడా రాగూడదూ.. ఫేషియల్ చేయించుకుందూ గాని".

గభాల్న వంటిట్లోకి పోయింది గున్నవ్వ.

(మిగతా భాగం పత్రికలో చదవండి)



బాపు బొమ్మల కథలు : బాపు-రమణ:

1/4 డెమ్మీ: 464 పేజీలు : వెల. రు. 495/- US $ 60 మాత్రమే!

పుస్తకం ఖరీదు డిడి/యం.ఓ. ద్వారా పంపిన వారికి,
ఖర్చులు భరించి, రిజిస్టర్డు పోస్టులో పంపగలము.

DD to be drawn in favour of "VAHINI BOOK TRUST"
payable at "HYDERABAD" and sent to :